నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 7-7-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 277 | పేజీలు: 4 | వెల: రూ.1/-

బాలానగర్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన కార్మికురాలు

హైదరాబాద్ , జులై 6:హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. నిత్యం రద్దీ ఉండే బాలానగర్ ప్రాంతంలో నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. ఈ ఫ్లై ఓవర్‌ను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అయితే వంతెన నిర్మాణ సమయంలో పనిచేసిన కార్మికురాలు శివమ్మతో మంత్రి ఫ్లై ఓవర్ ఓపెనింగ్ చేయించారు. శివమ్మతో కొత్త ఫ్లైఓవర్‌కు రిబ్బన్ కటింగ్ చేయించి అందరికీ షాక్ ఇచ్చారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మట్లాడుతూ.. బాలానగర్ ఫ్లై ఓవర్‌కు బాబు జగ్జీవన్ రామ్ ఫ్లై ఓవర్‌గా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. బాలానగర్ వాసుల 40 సంవత్సరాల కల నెరవేరిందన్నారు. ట్రాఫిక్ సమస్యతో బాలానగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు ఈ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తొలగిపోయాయి. కూకట్‌పల్లి-సికింద్రాబాద్ మార్గంలో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయన్నారు. త్వరలో రహదారుల విస్తరణ చేపడతామన్నారు. ప్యాట్నీ నుంచి సుచిత్ర వరకు స్కైవే నిర్మిస్తామని తెలిపారు. ఫతేనగర్ ఫ్లైఓవర్‌ను విస్తరిస్తామని కేటీఆర్ వెల్లడించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో రూ.100 కోట్లతో రోడ్లు, అండర్ పాసులు నిర్మిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. అంతేకాకుండా భవిష్యత్తులో ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు జేబీస్ నుంచి స్కైవే కోసం ప్లాన్ చేశామని, కేంద్రం నుంచి అనుమతి లేకపోవడంతో పెండింగ్ లోనే ఉందని కేటీఆర్ తెలిపారు.

కాగా, నిత్యం బాలానగర్ ప్రాంతంలో ప్రజలను ట్రాఫిక్ కష్టాలు ఇబ్బంది పడుతున్నాయి. కూకట్‌పల్లి, సికింద్రాబాద్ , జీడిమెట్ల వెళ్లే రహదారి పారిశ్రామిక కేంద్రం కావటంతో నిత్యం వేలాది వాహనాల రాకపోకలు కొనసాగుతూ ఉంటాయి. బాలానగర్‌లో ట్రాఫిక్ దాటితే చాలు అని ప్రజలు అనుకుంటారు. ఇక్కడి ప్రజలకు ట్రాఫిక్ కష్టాలకు తీర్చేందుకు ఫ్లై ఓవర్ ను నిర్మించారు. 2017 ఆగస్టు 21న బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. 385 కోట్ల రూపాయలతో మూడున్నరేళ్ల వ్యవధిలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. బ్రిడ్జి ఇరువైపులా రెండు డివిజన్లు ఉన్నాయి. ఒకటి ఫతేనగర్, మరొకటి బాలానగర్. రెండు డివిజన్లతో వందలాది పరిశ్రమలు ఉన్నాయి . దీంతో నిత్యం కార్మికులు, లారీలు , ఆటో ట్రాలీలతో రద్దీగా ఉంటుంది. బ్రిడ్జి పొడవు 1.13 కిలోమీటర్లు. వెడల్పు 24 మీటర్లు. 26 పిల్లర్లతో ఈ వంతెనను నిర్మించారు. ఈ పైవంతెనకు ఓ ప్రత్యేకత ఉంది. హైదరాబాద్‌లో 6 లేన్లతో నిర్మించిన మొట్టమొదటి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఇది. 2050 సంవత్సరం వరకు ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని నిర్మాణం చేశారు.

సేవా రంగంలో పెరగనున్న కొలువులు : అశోక్ గెహ్లోత్

జైపూర్, జులై 6: : రరాబోయే కొన్నేండ్లలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఫిట్టర్లకు గ్రామీణ ప్రాంతాల్లోనూ డిమాండ్ పెరుగుతుందని రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోత్ అన్నారు, ఈ విభాగాల్లో గ్రామీణ యువతకు శిక్షణ ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. యువతకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన శిక్షణా సంస్థలను ఎంపిక చేయాలని సూచించారు.

పలు నైపుణ్యాల్లో శిక్షణ ద్వారా యాచకులకు ఉపాధి సమకూర్చుతున్న అధికారులను సీఎం ప్రశంసించారు. నగరాల్లో యాచక వృత్తికి స్వస్తిపలికేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. యాచకులు శిక్షణలో నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధిని పొందేలా ఈ పథకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని కోరారు.

అలకలు వీడండి.. కలిసి పని చేద్దాం!

హైదరాబాద్ , జులై 6:తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న రేవంత్ రెడ్డి వరుసగా పార్టీ సీనియర్ నాయకులతో భేటీలు అవుతున్నారు. ఇందులో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మర్రి శశిధర్?రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రేపు జరుగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు. కొన్ని రోజులుగా భట్టిని కలిసేందుకు రేవంత్?రెడ్డి ప్రయత్నించగా? నిరాకరిస్తూ వచ్చారు. మంగళవారం ఉదయం మాజీ ఎంపీ మల్లు రవితో చర్చల అనంతరం.. భట్టిని రేవంత్? కలిశారు. పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రావాలని భట్టితో పాటు పార్టీ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డిని రేవంత్? ఆహ్వానించారు. అపారమైన అనుభవం, కాంగ్రెస్ పార్టీ ఎన్నో సేవలు అందించిన మర్రి శశిధర్ రెడ్డి సలహాలతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రేవంత్? తెలిపారు. సమష్టి నిర్ణయంతో ముందుకు వెళతామని పేర్కొన్నారు

టీపీసీసీ అధ్యక్షునిగా రేవంత్?ను నియమించటంపై పార్టీలోని కొందరు సీనియర్లు వ్యతిరేకించగా? వారందరిని మల్లు రవి బుజ్జగించారు. పలువురు సీనియర్లను కలసి.. రేవంత్?కు మద్దతివ్వాలని స్వయంగా కోరారు. టీపీసీసీగా శ్రీధర్? బాబుకి అవకాశం ఇవ్వాలని భట్టి కోరగా.. మల్లురవి రేవంత్?కు మద్దతిచ్చాడు. చివరికి అధిష్ఠానం కూడా రేవంత్?కే మొగ్గుచూపటం వల్ల భట్టి కొంత అసంతృప్తిలో ఉన్నారు. ఆ విషయంపైనే రేవంత్?ను కలిసేందుకు ఇన్ని రోజులు విముఖత చూపించారు. అయితే, మల్లు రవి చర్చలు అనంతరం భట్టి రేవంత్ ను కలిశారు.

కాంగ్రెస్ పార్టీని అందరం కలసికట్టుగా అధికారంలోకి తీసుకు వచ్చి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లక్ష్యాలను చేరుకోవాలని ఈ సందర్భంగా భట్టి అన్నారు. కొత్తగా పీసీసీ బాధ్యతలు అందుకుంటున్న రేవంత్ రెడ్డి.. పార్టీ అధ్యక్షుడిగా విజయవంతం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుంచి పై స్థాయి నాయకుడి వరకు అందరిని రేవంత్ రెడ్డి కలుపుకుని ముందుకుపోవాలని భట్టి సూచించారు.

13న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం

హైదరాబాద్ , జులై 6:ఈ నెల 13వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. అమ్మవారి కళ్యాణం ఏర్పాట్లపై ఆలయ ఆవరణలో మంత్రి తలసాని మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంత్రి తలసాని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తులాభారాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం నూతనంగా నియమించబడిన ఆలయ కమిటీ సభ్యులు మంత్రి తలసాని సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. 12న ఎదుర్కోళ్లు, 13న కళ్యాణం, 14న రథోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కళ్యాణం రోజున ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తామని చెప్పారు. కరోనా మహమ్మారి కారణంగా గతేడాది అమ్మవారి కళ్యాణం నిరాడంబరంగా నిర్వహించామని గుర్తు చేశారు. ఈ ఏడాది అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించిన మేరకు అన్ని శాఖల ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అమ్మవారి కళ్యాణం సందర్భంగా బల్కంపేట ఆలయానికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి తలసాని ఆదేశించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని చెప్పారు.

సాంస్కృతిక శాఖ కళాకారులచే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మంత్రికి వివరించారు.

ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ ప్రావిణ్య, కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, అడీషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, ఆర్ అండ్ బీ ఎస్ఈ పద్మనాభరావు, ఐ అండ్ పీఆర్ సీఐఓ రాధాకృష్ణ, ఆలయ ఈవో అన్నపూర్ణ, వాటర్ వర్క్స్ జీఎం ప్రభు, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ని కలిసిన ప్రముఖ నటుడు సోనూసూద్

హైదరాబాద్ , జులై 6:తన సేవా కార్యక్రమాలతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు సోనుసూద్ మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారక రామారావును ప్రగతిభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోనూసూద్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రి కేటీఆర్ అభినందించారు. దేశవ్యాప్తంగా నలుమూలల నుంచి వస్తున్న విజ్ఞప్తులకు ఎప్పటికప్పుడు స్పందిస్తు సోనుసూద్ పనిచేస్తున్న తీరుపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నెలకొన్న కరోనా సంక్షోభ కాలంలో ఒక ఆశాజ్యోతిగా, వ్యక్తిగత స్థాయిలో ఇంత భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమన్నారు.

ఈ సందర్భంగా సోనూసూద్ తన సేవా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను, సేవారంగంలో తన భవిష్యత్తు ప్రణాళికలను కేటీఆర్‌తో పంచుకున్నారు. తన తల్లి స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పట్ల, ఇక్కడి వారి పట్ల తన అనుబంధాన్ని సోనూసూద్ పంచుకున్నారు. ఒక రాజకీయ నాయకుడిగా తెలంగాణకి ప్రపంచ స్థాయి కంపెనీలు రావడంలో కీలక పాత్ర వహిస్తూనే, ఇతరులకంటే భిన్నంగా కష్ట సమయాల్లో వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ఆదుకుంటున్న కేటీఆర్ అంటే తనకు ప్రత్యేక గౌరవం ఉందని సోనుసూద్ అన్నారు. సమావేశానంతరం మంత్రి కేటీఆర్, సోనూసూద్‌కు లంచ్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలకు అభినందనగా మంత్రి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు.

దళితుల అభివృద్ధికి రూ. 40 వేల కోట్లు

జోగులాంబ గద్వాల, జులై 6: : రాబోవు నాలుగేండ్లలో దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం విడతల వారీగా రూ.40 వేల కోట్లు ఖర్చు చేయనుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నాగర్ కర్నూలు ఎంపీ రాములుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం దళితులకు చేయూత

నివ్వడానికి దళిత సాధికారత పథకం ప్రవేశపెట్టిందన్నారు. దళితులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం ఎలాంటి పూచీకత్తు లేకుండా వారికి రూ.10 లక్షలు రుణం అందిస్తుందని పేర్కొన్నారు.

దళిత ఉద్ధరణ ద్వారానే సమాజం బాగుపడుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

జూన్ నెల జీఎస్టీ ఆదాయం రూ.92,849 కోట్లు

హైదరాబాద్ , జులై 6:జూన్ నెలకు సంబంధించిన జీఎస్టీ వసూళ్ల వివరాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జూన్ నెలలో జీఎస్టీ ఆదాయం రూ.92,849 కోట్లు అని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో కేంద్ర జీఎస్టీ వసూళ్లు రూ.16,424 కోట్లు సమోదు కాగా రాష్ట్రాల జీఎస్టీ వసూళ్లు రూ.20,397 కోట్లు. ఇక సమీకృత జీఎస్టీ వసూళ్లు రూ.49,079 కోట్లు కాగా, సెస్ రూపేణా రూ.6,949 కోట్లు వసూలైనట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరించింది.

2020 జూన్ నెలతో పోల్చితే ఈ జూన్‌లో 2 శాతం ఆదాయం పెరిగినట్లు తెలిపింది. అయితే ఇటీవలి సరళితో పోల్చితే జూన్ నెలలో జీఎస్టీ రాబడి తగ్గిందని వివరించింది. 9 నెలల తర్వాత తొలిసారి లక్ష కోట్లకు దిగువన జీఎస్టీ రాబడి నమోదైందని పేర్కొంది.

కరోనా సెకండ్ వేవ్ కారణంగా ఉత్పన్నమైన సంక్షోభం ఆర్థిక, వాణిజ్య వ్యవస్థలపై ప్రభావం చూపినట్టు నిపుణులు భావిస్తున్నారు. అయితే ఇదేమంత ఆందోళన చెందాల్సిన అంశం కాదని, పరిస్థితులు కుదుటపడితే, భారీగా జీఎస్టీ వసూళ్లు వస్తాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా ఇప్పటివరకు అత్యధిక మొత్తంలో జీఎస్టీ ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నమోదైంది. ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.1.41 లక్షల కోట్లు వసూలు కాగా, మే నెలలో రూ.1.02 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది.



డయల్ 100 ద్వారా 2983 ఫిర్యాదుల పరిష్కారం

– కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ జులై 2 (నేటినిజం ప్రతినిధి): శాంతిభద్రతలకు సంబంధించి తలెత్తే సమస్యలపై సత్వరం స్పందన, పరిష్కారం కోసం ఏర్పాటైన "డయల్ 100" సేవలకు గత జూన్‌నెలలో 2983 అత్యవసర ఫిర్యాదులు అందగా పరిష్కరించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

దోపిడి, దొంగతనాలు, తగాదాలు,రోడ్డు ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, ఆత్మహత్యలు, తప్పిపోవుట, కిడ్నాప్, అత్యాచారయత్నాలు, గృహహింస, అసాంఘిక కార్యకలాపాలు మొదలగు ఆపదలు సంభవించిన సందర్భంలో "డయల్ 100" సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లాలో గడిచిన జూలై నెలలో 2983 ఫిర్యాధులను స్వీకరించి పరిష్కరించడం జరిగింది. ఇందులో 43 ఫిర్యాధులపై కేసులు నమోదు చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.

గద్వాల జిల్లాలో పిల్లి చేసిన నిర్వాకం

గద్వాల, జులై 5: గద్వాల జిల్లాలో ఓ పిల్లి కారణంగా అన్నదాతకు కన్నీరు మిగిలింది. జోగుళాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం నందిన్నెకు చెందిన రైతు తెలుగు వీరేష్ తనపొలంలో యాసంగిలో వరి సాగు చేశాడు. చేతికొచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయిం చాడు. దీనికి సంబంధించి ఈ నెల 1న బ్యాంకు ఖాతాలో రూ.లక్ష జమయ్యాయి. శనివారం డబ్బు లు డ్రా చేసి బట్టలో చుట్టి గుడిసెలోని సంచిలో భద్రపరిచాడు.

ఈ నేపథ్యంలో సోమవారం దేవుడి పటాల ముందు పూజ చేసి హారతి ఇచ్చాడు. అయితే అక్కడికి వచ్చిన ఓ పిల్లి హారతికి తగలడంతో గుడిసెలో మంటలు వ్యాపించాయి. మంటలు ఆర్పేసి నప్పటికీ అప్పటికే దాచుకున్న రూ.లక్ష నగదు దగ్ధమయ్యాయి. పంట పెట్టుబడికి ప్రైవేట్ వ్యక్తుల వద్ద నుంచి తెచ్చిన రూ.50 వేల అప్పు తీరుద్దాం అని భావించే లోపే ఈ ప్రమాదం జరగడంతో బాధిత రైతు వీరేష్ ఆవేదన చెందుతున్నాడు.

ఎల్లుండి ఇడుపులపాయలో ఏం జరగబోతోంది?

హైదరాబాద్ , జులై 6:దివంగత నేత వైఎస్ఆర్ జయంతి సందర్భంగా అటు వైఎస్ జగన్, ఇటు షర్మిల తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పించడం ఆనవాయితీ. అయితే ఈ ఏడాది వైఎస్ఆర్ జయంతి నాడు షర్మిల తన కొత్త పార్టీ స్థాపించబోతున్నారు. ఆ రోజే పార్టీపై అధికారిక ప్రకటన చేయనున్నారు. ఈనెల 8న ఉదయం ఇడుపులపాయలోని తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించి అనంతరం హైదరాబాద్ చేరుకుని పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించేలా ప్లాన్ చేసుకున్నారు.

అయితే అన్న జగన్‌తో విభేదాల కారణంగానే తెలంగాణలో షర్మిల వేరు కుంపటి పెట్టుకున్నారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ జయంతి రోజు అన్నాచెల్లెళ్లు ఒకేసారి సమాధి వద్ద నివాళులు అర్పించి పుకార్లకు చెక్ పెడతారా? లేదా విడివిడిగా వచ్చి విబేధాలు నిజమేనని స్పష్టం చేస్తారా? అన్నది సస్పెన్స్‌గా మారింది. అందుకే ఈసారి వైఎస్ జయంతి రోజు ఇడుపులపాయలో ఎలాంటి సన్నివేశం చోటుచేసుకుంటుందోనని రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జగన్, షర్మిల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఇప్పటికే విజయమ్మ ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 8న ఏం జరగబోతుందో వేచి చూడాల్సిందే.

హరీష్ రావు ఇలాకాలో టెన్షన్.. మహిళ ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ , జులై 6:తెలంగాణ మంత్రి హరీశ్ రావు ఇలాకాలో ఓ మహిళ కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించడం కలకలం రేపింది. సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలను అధికారుల కూల్చివేస్తున్నారు. అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో అక్రమ కట్టడాలు నిర్మించిన వారికి నోటీసులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు.. మంగళవారం కూల్చివేత పనులు చేపట్టారు. దీంతో చేర్యాలలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

అధికారుల చర్యలపై చేర్యాల వాసులు తీవ్ర ఆందోళన చేపట్టారు. అప్పులు తెచ్చుకొని మరీ ఇళ్లు నిర్మించుకున్నామని.. కూల్చివేయొద్దు అంటూ పోలీసుల కాళ్లపై పడ్డారు. నోటీసులు ఇచ్చిన 24 గంటలలోపే వచ్చి కూల్చివేతలు ఏంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తమ ఇంటిని కూల్చొద్దు అంటూ ఓ మహిళ ఏడుస్తూ.. కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేసింది. దీంతో అక్కడే ఉన్న మహిళా పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆమెను నిలువరించారు. మంత్రి హరీశ్ రావు ఈ వ్యవహారంపై స్పందించాలని బాధితులు కోరుతున్నారు. అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చిన తర్వాతే.. నిబంధనల ప్రకారం కూల్చివేత పనులు చేపట్టామని చెబుతున్నారు.

రేవంత్‌కు సీఎల్పీ నేత మద్దతు ఇస్తారా?

హైదరాబాద్ , జులై 6:తెలంగాణ పీసీపీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నియామకం తర్వాత కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ కనిపిస్తోంది. పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకుందంటూ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే, పీసీసీ పదవిపై ఆశలు పెట్టుకున్న వారు మాత్రం ఇంకా అసంతృప్తిగానే ఉన్నారు. పీసీసీ చీఫ్ గా రేవంత్ ని తొలి నుంచి వ్యతిరేకించిన వారు.. ఆయనతో కలిసి పనిచేస్తారా? రేవంత్ కు సహకరిస్తారా? అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే, రేవంత్ మాత్రం తనను వ్యతిరేకించిన నాయకుల తోపాటు మద్దతు ఇచ్చిన వారందరిని వరుసగా కలుస్తున్నారు. వ్యక్తిగతంగా వైరం ఉన్నా.. పార్టీ కోసం అందరం కలిసి పని చేద్దాం అని కోరుతున్నారు.

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి మద్దతు కూడగట్టడంలో మాజీ ఎంపీ మల్లు రవి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు సీనియర్లను కలుస్తూ రేవంత్‌కు మద్దతునివ్వాలని కోరుతున్నారు. రేవంత్‌ను వ్యతిరేకించిన వారిలో ఒకరైన సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కతో భేటీ అయ్యారు. రేవంత్ మద్దతు ఇవ్వాలంటూ తన తమ్ముడైన భట్టిని మల్లు రవి కోరడం ఆసక్తి రేపింది.

రాష్ట్రంలో పీసీసీ ఎంత ముఖ్యమో.. సీఎల్పీ నేత కూడా అంతే ముఖ్యం. పీసీసీ, సీఎల్పీ రెండు కళ్లలాంటివి. నిజానికి పీసీసీ పదవిని మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఇవ్వాలని భట్టి కోరారు. అయితే, అధిష్ఠానం మాత్రం రేవంత్ వైపు నిలిచింది. అధిష్ఠాన నిర్ణయంతో కొందరు సీనియర్లు పార్టీకి రాజీనామా చేయగా.. కోమటిరెడ్డి లాంటి నాయకులు గాంధీ భవన్ మెట్లే ఎక్కనని భీష్మించి కూర్చున్నారు. ఈ క్రమంలో అసంతృప్తితో ఉన్న నాయకులను రేవంత్ రెడ్డి సహా మల్లు రవి సమావేశం అవుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే చాలా మంది సీనియర్లను కలిసిన రేవంత్.. ఇప్పుడు సీఎల్పీ నేత భట్టిని కూడా కలవబోతున్నారు. భట్టి మద్దతు రేవంత్ కు ఉంటుందా? లేదా? అన్నది ఆసక్తి రేపుతోంది.

రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీని గద్దె దింపడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్.. అందుకు అందరి సహకారం కోసం పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గొడవలు లేవని, టీ కప్పులో తుఫాను లాంటివే ఇవన్నీ చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నెల 7న రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగురాష్ట్రాలతో పాటు కర్ణాటకలోని పలువురు కాంగ్రెస్ నాయకులను కూడా ఆహ్వానించారు. మరి ప్రమాణస్వీకారానికి రేవంత్ ను వ్యతిరేకించిన నాయకులు హాజరవుతారా? లేదా ? అన్నది చూడాలి.

నిరసనకారులపై చర్యలకు కేటీఆర్ ఆదేశం

హైదరాబాద్ , జులై 6:దేశంలో పెరిగిన పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలకు నిరసనగా ఇటీవల కొంతమంది విపక్ష పార్టీకి చెందిన నాయకులు హుస్సేన్ సాగర్ లో గ్యాస్ సిలిండర్‌ను, బైక్‌ను సాగర్‌లో తోసేశారు. పెరిగిన ధరలను తగ్గించాలని నినాదాలు చేశారు. అయితే, ఈ ఘటనపై మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.

ప్రభుత్వాలు, ప్రజల దృష్టిని ఆకర్షించడానికి.. ప్రజాస్వామ్యంలో నిరసన ప్రధాన అంశమే అయినప్పటికీ.. బాధ్యతారాహిత్యంగా బైక్‌లను, సిలిండర్లను చెరువుల్లో తోసేయడం సరికాదని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.కాగా, కొద్ది రోజుల క్రితం.. పెరుగుతున్న నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తూ తెలంగాణ యూత్ కాంగ్రెస్ యూత్ కార్యకర్తలు హుస్సేన్ సాగర్లో బైక్ ని విసిరేశారు. వెంటనే ధరలను తగ్గించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

పట్టణ ప్రగతి నిరంతర ప్రక్రియ : స్పీకర్ పోచారం

నిజామాబాద్, జులై 5:: పట్టణ ప్రగతి నిరంతర ప్రక్రియ, ప్రజలు అందరూ పాల్గొని సహకరించాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పారిశుద్ధ్యం సక్రమ నిర్వాహణ, నూతన డ్రైనేజీల నిర్మాణం, అవసరమైన వాడలలో రోడ్ల నిర్మాణం, ప్రాణవాయువును ఇచ్చే మొక్కల పెంపకం ఇదే పట్టణ ప్రగతి లక్ష్యమన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా బాన్సువాడ పట్టణంలో పలు వార్డుల్లో ఆయన పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటితో పాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మన పట్టణం కూడా పరిశుభ్రంగా ఉంటుందన్నారు.బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకూడదన్నారు. అపరిశుభ్రతతో దోమలు పెరిగి వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు అందిస్తాం. మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. బాన్సువాడ పట్టణంలో ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.

పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మార్చాలి

మహబూబ్‌నగర్, జులై 6:: పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మార్చాలి. పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు అన్నారు. నవాబ్ పేట మండలం, తీగలపల్లి, కాకర్ల పాడు గ్రామాల్లో పల్లె ప్రగతి కింద చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేశారు.

అలాగే హరితహారంలో భాగంగా ప్రజలకు 6 మొక్కలను పంపిణీ చేశారు. పచ్చని చెట్లతో కనువిందు చేస్తున్న పల్లె ప్రకృతి వనం, హరితహారం కోసం నిర్వహిస్తున్న నర్సరీ, చెత్తను వేరు చేసే చెత్త సేకరణ షెడ్డు అన్నీ చక్కగా నిర్వహిస్తున్నారని కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

చెత్తను వేరు చేసే షెడ్డు ను తనిఖీ చేశారు. ఎప్పటి నుంచి వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నారు, ఎంత సమయం పడుతున్నదని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పల్లెప్రగతిలో భాగంగా చేపట్టే కార్యక్రమాలతో గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూచించారు. ఇప్పటివరకు 279 గ్రామ పంచాయతీలలో గ్రామకంఠం సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వెంకట్రావు వివరించారు. గ్రామంలో పల్లె ప్రగతి, పారిశుద్ధ్య కార్యక్రమం సర్వే సందర్భంగా చేపట్టిన పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పంవార్, డీఆర్డీవో యాదయ్య, జెడ్పీ సీఈవో జ్యోతి, డీపీవో వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, డీసీవో సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత, ఆత్మ పీడీ హుఖ్య నాయక్, తదితరులు ఉన్నారు.

అటవీ వనరుల నిర్వహణలో షెడ్యూల్డ్ తెగలు మరియు అడవుల్లో నివసించే ఇతర సాంప్రదాయ జాతులకు మరిన్ని హక్కులు

హైదరాబాద్ , జులై 6:అటవీ వనరుల నిర్వహణలో గిరిజన జాతులకు మరిన్ని హక్కులను కల్పించాలని కేంద్ర గిరిజన వ్యవహారాలు మరియు కేంద్ర మంత్రిత్వ శాఖలు నిర్ణయించాయి. దీనికి సంబంధించి రేపు ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని పర్యావరణ్ భవన్ లో రెండు శాఖలు సంయుక్తంగా సంతకాలు చేయనున్నాయి.

హైబ్రిడ్ పద్ధతిలో జరిగే ఈ సంతకాల కార్యక్రమంలో అటవీ కార్యదర్శి శ్రీ రామేశ్వర్ ప్రసాద్ గుప్తా, గిరిజన కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ ఝా తో సహా అన్ని రాష్ట్రాల రెవెన్యూ కార్యదర్శులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ ప్రకాష్ జవదేకర్ ప్రసంగించనున్నారు. కార్యక్రమానికి పర్యావరణ శాఖ సహాయ మంత్రి శ్రీ బాబుల్ సుప్రియో, గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి రేణుకా సింగ్ సారుత కూడా హాజరవుతారు. సాధారణంగా అటవీ హక్కుల చట్టం అని పిలిచే షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 ను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మరిన్ని చర్యలను తీసుకోవాలన్న లక్ష్యంతో రెండు మంత్రిత్వశాఖలు కలసి పని చేయాలని నిర్ణయించాయి. ఈ చట్టం తరతరాలుగా అడవులలో నివసిస్తున్న అటవీ నివాస షెడ్యూల్డ్ తెగలు (ఎఫ్‌డిఎస్‌టి) మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు (ఒటిఎఫ్‌డి) కు అటవీ భూములపై హక్కులను గుర్తించి వాటిని వినియోగించుకోవడానికి అధికారం కల్పించింది. అయితే, ఈ హక్కులు అధికార రికార్డులలో నమోదు వడం లేదు. గిరిజనుల హక్కులను రికార్డుల్లో నమోదు చేసి వారికి భూములపై హక్కులను కల్పించే విధంగా అటవీ హక్కుల చట్టం ను అమలు చేయడం జరుగుతుంది.

పోలీసుల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా 'కరోనా కవచ్'

నల్లగొండ, , జులై 6:: కరోనా బారిన పడి దవాఖానల్లో లక్షల రూపాయల బిల్లులు చెల్లించాల్సి వస్తున్న క్రమంలో నల్లగొండ ఎస్పీ ఏవీ రంగనాథ్ జిల్లా పోలీసు అధికారుల ఆరోగ్య భద్రతపై దృష్టి సారించారు. కరోనా బారిన పడిన వారికి దవాఖానల్లో నగదు రహిత చికిత్స అందించేలా చొరవ తీసుకున్నట్లు అదనపు ఎస్పీ నర్మద తెలిపారు.

కరోనా బారిన పడిన పోలీసులను, వారి కుటుంబాలకు చేయూతనిచ్చే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో చర్చించి కరోనా కవచ్ పాలసీని సాధ్యమైన మేర తక్కువ ప్రీమియంతో జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు అధికారి నుంచి డీఎస్పీ స్థాయి అధికారి వరకు నగదు రహిత చికిత్స అందించేలా ప్రీమియం మొత్తాన్ని చెల్లించినట్లు తెలిపారు.

ఇందుకోసం జిల్లాలోని 1,417 మంది పోలీస్ అధికారుల కోసం 27 లక్షల 73 వేల 257 రూపాయలను ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించినట్లు ఆమె వివరించారు.పోలీస్ అధికారులు, సిబ్బందికి కరోనా సోకితే మూడు లక్షల రూపాయల వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా నగదు రహిత కరోనా చికిత్స అందించేలా ఈ కరోనా కవచ్ పాలసీ కోసం అన్ని స్థాయిల పోలీస్ అధికారుల అంగీకారం తీసుకున్న అనంతరం ప్రీమియం చెల్లించడం జరిగిందన్నారు.దీని కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీస్ అధికారుల ద్వారా అందరు సిబ్బంది పాలసీ పట్ల తమ అంగీకారాన్ని తెలుపుతూ సంతకాలు చేసిన అంగీకార పత్రాల ఆధారంగా పాలసీ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పాలసీ కింద జూన్ 25వ తేదీ నుంచి తొమ్మిదిన్నర నెలల కాలం పాటు ఎవరికైనా కరోనా సోకితే మూడు లక్షల రూపాయల వరకు నగదు రహిత చికిత్స అందిస్తారని ఆమె తెలిపారు.ఈ పాలసీ కోసం చెల్లించిన ప్రీమియం మొత్తాన్ని జూన్ నెల చెల్లించే వేతనం నుంచి ఆయా అధికారుల వయస్సు, వారి ప్రీమియంకు అనుగుణంగా మినహా ఇస్తారని తెలిపారు.

ఎస్పీ రంగనాథ్ చొరవతో..

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం పట్ల నిరంతరం శ్రద్ధ వహించే ఎస్పీ రంగనాథ్ కరోనా విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో చర్చించి తక్కువ ప్రీమియంతో అమలు చేసేలా కృషి చేశారని తెలిపారు.

డ్రోన్‌ల వినియోగంపై నిషేదాజ్ఞలు

– కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ జులై 6 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్‌క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఆగస్టు నెల ఒకటి వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘీకశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని చెప్పారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

సంబంధిత ఎసిపిల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదు. ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్నీ సమీకరించకూడదు. పేన పేర్కొన్న ప్రాంతాలు మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఆగస్టు ఒకటి వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

8 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు.. తెలుగు వారికి ప్రాధాన్యం!

న్యూఢిల్లీ, జులై 6:ప్రధాని నరేంద్ర మోదీ తన మంత్రివర్గాన్ని విస్తరించనున్న వేళ.. కేంద్రం 8 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియమించింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికి ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ఎనిమిది మందిలో నలుగురు కొత్త వారు కాగా, మిగిలిన నలుగురు బదిలీ అయ్యారు. గవర్నర్ బండారు దత్తాత్రేయకు స్థాన చలనం కలుగగా, ఏపీ బీజేపీ నేత కంభంపాటి హరిబాబును గవర్నర్ పదవి వరించింది. గవర్నర్ మిజోరాం గవర్నర్‌గా ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబును నియమించింది. హరియాణా గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ, కర్ణాటక గవర్నర్‌గా థావర్‌చంద్ గెహ్లోత్, మధ్యప్రదేశ్ గవర్నర్‌గా మంగూభాయ్ ఛగన్‌భాయ్ పటేల్, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్, గోవా గవర్నర్ గా పాస్ శ్రీధరం పిళ్లై, త్రిపురకు సత్యదేవ్ నారాయణ్ ఆర్య, జార్ఖండ్ కు రమేష్ బైస్ ను గవర్నర్లుగా కేంద్రం నియమించింది.

కాగా, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్న బండారు దత్తాత్రేయను హర్యానాకు బదిలీ అయ్యారు. మిజోరం గవర్నర్‌గా కొనసాగుతున్న పీఎస్ శ్రీధరన్ పిళ్లై గోవా గవర్నర్‌గా, హర్యానా గవర్నర్‌గా కొనసాగుతున్న సత్యదేవ్ నారాయణ్ త్రిపుర గవర్నర్‌గా, త్రిపుర గవర్నర్‌గా కొనసాగుతున్న రమేశ్ బైస్ జార్ఖండ్ గవర్నర్‌గా నియామకం అయ్యారు.

ప్రతీ ఇల్లు ఒక హరిత వనంగా మారాలి

పట్టణంలో 13 వ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ
మున్సిపల్ చైర్పర్సన్
జిందం కళా చక్రపాణి చక్రపాణి

రాజన్న సిరిసిల్ల, జులై 6: (నేటినిజం ప్రతినిధి): ప్రతి ఇల్లు ఒక హరిత వనంగా మారాలని అందుకు బాధ్యతగా ప్రతి ఒక్కరూఇంటింటికీ మొక్కలు నాటాలని సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ జిందం కళా చక్రపాణి అన్నారు

మంగళవారం రోజున సిరిసిల్ల పట్టణంలోని 13 వ వార్డులో హరితహారం ఏడో విడత లో భాగంగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు .ఆ వార్డులో మున్సిపల్ చైర్పర్సన్ కళా చక్రపాణి ఇంటింటికి పూలు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ హరితహారం నాటిన మొక్కలను సంరక్షిస్తే అవి వృక్షాలే మనకు నిడ తొపాటు ప్రాణవాయువు ను అందిస్తూ మానవాళికి అండగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శైలు శ్రీకాంత్ ఆర్పీలు ఆడెపు భాగ్యలక్ష్మి రాగుల రమ్య వార్‌ఆఫీసర్ రాము పీఏ వెంకటేష్, రాజు, వార్డు జవాన్ రఘు , వార్డు ప్రజలు పాల్గొన్నారు .

కరోనాతో ముగ్గురు చిన్నారులు మృతి

హైదరాబాద్ , జులై 6:దేశంలో కరోనా థర్డ్ వేవ్ ప్రారంభమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కరోనా థర్డ్ వేవ్‌లో చిన్నారులపై వైరస్ ఎఫెక్ట్ పడుతుందన్న మాటలు నిజమేనా అనిపిస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో ముగ్గురు చిన్నారులు జలుబుతో ప్రాణాలు కోల్పోయారు. దీంతో అప్రమత్తమైన అధికారులు వారికి పరీక్షలు నిర్వహించగా కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో వారు ఆందోళన చెందారు. అటు జలుబుతో బాధపడుతున్న మరో 12 మంది చిన్నారులకు పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ వచ్చింది. అయితే ముందస్తు జాగ్రత్తగా వారందరినీ వైద్యాధికారులు పర్యవేక్షణలో ఉంచారు.

లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి ఎంపీ సంతోష్ కుమార్ అంకురార్పణ

మేడ్చల్ మల్కాజ్‌గిరి, జులై 6: : కీసర రిజర్వు ఫారెస్టులోని నూర్ మహమ్మద్ కుంటలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, మంత్రి మల్లారెడ్డితో కలిసి అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సంతోష్ కుమార్ ఇవాళ మొదటి మొక్కను నాటారు.

మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా జులై 24, 2019లో కీసర రిజర్వు ఫారెస్టును ఎంపీ సంతోష్ కుమార్ దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. కీసర రిజర్వు ఫారెస్ట్‌లో రూ. 3 కోట్లతో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రామలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఉన్న అడవిని అభివృద్ధి చేస్తామన్నారు. కీసరగుట్ట అడవి చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అడవి పునరుద్ధరణలో భాగంగా పెద్దమొత్తంలో మొక్కలు నాటడం జరుగుతుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి, అటవీశాఖ పీసీఎఫ్ శోభ, పర్యాటకశాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కీసర సర్పంచ్ మాధురి వెంకటేష్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ వేవ్ ఇంకా కొనసాగుతోంది: కేంద్ర ఆరోగ్యశాఖ

న్యూఢిల్లీ, జులై 6:దేశంలో కరోనా సెకండ్ వేవ్ ఇంకా కొన్ని ప్రాంతాల్లో స్వల్ప స్థాయిలో కొనసాగుతోందని కేంద్ర ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ .. సేద తీరేందుకు కొండ ప్రాంతాలకు వెళ్తున్న వారంతా కోవిడ్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్నట్లు ఆయన అన్నారు. ఒకవేళ సరైన ప్రవర్తనా నియమావళిని పాటించకుంటే.. అప్పుడు మళ్లీ ఆంక్షలను విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండుతున్న నేపథ్యంలో.. చాల మంది పర్యాటకులు హిల్ స్టేషన్లకు వెళ్తున్న విషయం తెలిసిందే. కఠినమైన నియమావళి వల్లనే కోవిడ్ అదుపులోకి వచ్చిందని, ఒకవేళ ఆ నిబంధనలను ఉల్లంఘిస్తే ఆ ఫలితాలకు లాభం ఉండదని లవ్ అగర్వాల్ తెలిపారు.

నైపుణ్యతను పెంపొందించుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి

అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్

కరీంనగర్ జులై 6 (నేటినిజం ప్రతినిధి): పోలీస్‌స్టేషన్లకు చెందిన రిసెప్షన్ అధికారులు వృత్తి నైపుణ్యతను పెంపొందించుకునేందుకు ప్రాధాన్యనివ్వాలని అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ అన్నారు. మహిళాపోలీసులు అన్నివిభాగాల్లోనూ పురుషులతో సమానంగా పోటీపడేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు.

కమిషనరేట్‌లోని రిసెప్షన్ అధికారుల శిక్షణ కార్యక్రమం మంగళవారంనాడు కమిషనరేట్ కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ మాట్లాడుతూ ఆసక్తి,ఉత్సాహం

ఉన్న మహిళా పోలీసులకు అన్నివిభాగాల్లోనూ అవకాశాలను కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల వివరాలను నమోదు చేసేక్రమంలో సూక్ష్మంగా పరిశీలించాలని సూచించారు. మహిళా పోలీసులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతోపాటు టెక్నాలజీ వినియోగంపై పట్టుసాధించాలన్నారు. పిటిషన్ దర్యాప్తులను ఆన్‌లైన్ చేసే క్రమంలో సరైన ధృవపత్రాలను జతపరుచాలని సూచించారు. కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన పోలీసులు జాతీయ,రాష్ట్రస్థాయిలో గుర్తింపును పొందుతూ కమిషనరేట్ ప్రతిష్టను పెంపొందిస్తున్నారని, మహిళాపోలీసులు కూడా జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించేవిధంగా శ్రద్ధాసక్తులతో పనిచేయాలని చెప్పారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ఫిర్యాదుచేసే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా పోలీసులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఆత్మస్థైర్యంతో ముందుకుసాగితే సాధించలేనిది అంటూ ఏదీఉండదనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. సిసిటిఎన్ఎస్‌లో పెండింగ్ లేకుండా ఏరోజుకారోజు రిపోర్టులను అప్‌లోడ్ చేయాలని చెప్పారు. పైన పేర్కొన్న అవకాశాలను అన్నిస్థాయిలకు చెందిన మహిళాపోలీసులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, ఐటిసెల్ ఇంచార్జి టి మురళీ, రిసెప్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్-19 తో పోరాడటం లో కోవిన్ ప్లాట్ ఫార్మ్ ను ఒక డిజిటల్ మాధ్యమ సార్వజనిక హితకారి రూపం లో

ప్రపంచానికి భారతదేశం ఇవ్వజూపుతున్న తరుణంలో, కోవిన్ గ్లోబల్ కాన్క్లేవ్‌ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగం

హైదరాబాద్ , జులై 6:కోవిడ్-19 తో పోరాడటానికి ఒక డిజిటల్ సార్వజనిక హితకారి రూపం లో కోవిన్ ప్లాట్ ఫార్మ్ ను ప్రపంచాని కి భారతదేశం ఇవ్వజూపుతున్న పూర్వరంగం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న జరిగిన కోవిన్ గ్లోబల్ కాన్క్లేవ్ ను ఉద్దేశించి ప్రసంగించారు.

మహమ్మారి కారణం గా అన్ని దేశాల లో ప్రాణాల ను కోల్పోయిన వారు అందరికీ ప్రధాన మంత్రి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. వందేళ్ళ లో ఆ తరహా మహమ్మారి కి సాటి రాగలిగిన వ్యాధి అంటూ ఏదీ లేదని, మరి అలాగే ఏ దేశం అయినా గాని, ఎంత శక్తివంతమైన దేశం అయినా గాని, ఇటువంటి సవాలు ను ఒంటరిగా ఉంటూ పరిష్కరించ జాలదు అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. " కోవిడ్-19 మహమ్మారి నుంచి నేర్చుకోవలసిన అతి ప్రముఖ పాఠం ఏమిటి అంటే మనం మానవాళి శ్రేయం కోసం కలసికట్టు గా, ఒక్కటై ముందుకు సాగాలి అనేదే. ఒక దేశం నుంచి మరొక దేశం నేర్చుకొంటూ, అత్యుత్తమ అభ్యాసాల ను గురించి ఒక దేశాని కి మరొక దేశం దారిని చూపుకొంటూ మనం ముందుకు పోవలసి ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

అనుభవాల ను, ప్రావీణ్యాన్ని, వనరుల ను ప్రపంచ సముదాయం తో పంచుకొనే విషయం లో భారతదేశం తాలూకు వచన బద్ధత ను గురించి ప్రధాన మంత్రి నొక్కి చెప్పూ, ప్రపంచ అభ్యాసాల నుంచి నేర్చుకోవాలని భారతదేశం తహతహలాడుతోంది అని పేర్కొన్నారు. మహమ్మారి కి వ్యతిరేకం గా పోరాడటం లో సాంకేతిక విజ్ఞానాని కి ఎంతయినా ప్రాముఖ్యం ఉంది అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వనరుల కు లోటు అంటూ ఉండని ఒక రంగం ఏదైనా ఉంది అంటే అది సాఫ్ట్ వేర్ రంగం అని ఆయన అన్నారు. ఈ కారణం గానే భారతదేశం కోవిడ్ ను ఆనవాలు పట్టి, ఆరా తీసేందుకు ఉద్దేశించిన ఒక అప్లికేషన్ (యాప్) ను అది సాంకేతిక పరం గా ఉనికి లోకి వచ్చిన వెనువెంటనే లోకాని కి వెల్లడి చేసింది అని ఆయన చెప్పారు. సుమారు గా 200 మిలియన్ మంది వినియోగదారుల తో ఈ 'ఆరోగ్య సేతు' యాప్ అనేది డెవలపర్ లకు ఇట్టే అందుబాటు లోకి వచ్చిన ప్యాకేజీ గా మారింది అని ఆయన తెలిపారు. భారతదేశం లో ఇప్పటికే ఉపయోగించిన ఈ యాప్ ను వేగవంతమైన పద్ధతి లో, విస్తారం గా వాస్తవ ప్రపంచం లో పరీక్షించడం జరిగిందనే విషయం లో మీరు నిశ్చింత గా ఉండవచ్చు అని అన్ని దేశాల శ్రోతల కు ప్రధాన మంత్రి వివరించారు.

టీకామందు ను ప్రజల కు ఇప్పించే కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్య?న్ని దృష్టి లో పెట్టుకొని భారతదేశం ఈ టీకాకరణ వ్యూహాన్ని సిద్ధం చేస్తున్న దశ లోనే దీని కోసం ఒక పూర్తి స్థాయి డిజిటల్ విధానాన్ని అనుసరించాలి అని నిర్ణయం తీసుకొందని ప్రధాన మంత్రి అన్నారు. ఇది ప్రజల కు వారు టీకా ను తీసుకోవడం జరిగిందని, మహమ్మారి ప్రాబల్యం క్రమం గా తగ్గి ప్రపంచం లో సాధారణ స్థితి వేగం గా ఏర్పడుతుందని నిరూపించడం లో సహాయకారి అవుతుంది అని ఆయన చెప్పారు. ప్రజల కు వారు ఎప్పుడు, ఎక్కడ, ఎవరి ద్వారా టీకా వేయడమైందో నిర్ధారణ చేసేందుకు సురక్షితం, పదిలం, విశ్వసనీయం అయినటువంటి ఒక నిదర్శనం తోడ్పడుతుందని ఆయన అన్నారు. టీకామందు వినియోగాన్ని పర్యవేక్షించడానికి, టీకా మందు వృథా ను వీలైనంత తగ్గించడానికి కూడా డిజిటల్ విధానం సహాయకారి కాగలుగుతుంది అని ఆయన అన్నారు.యావత్తు ప్రపంచాన్ని ఒక కుటుంబం అని భావన చేసే భారతదేశం తత్వాని కి తగినట్లుగానే కోవిడ్ టీకాకరణ సంబంధి ప్లాట్ ఫార్మ్ కోవిన్ ను ఎవరైనా అందులోకి ప్రవేశించేందుకు వీలు గా తీర్చిదిద్దడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి చెప్పారు. త్వరలోనే, అది ప్రపంచం లోని ఏ దేశాని కి అయినా గాని, అదే విధంగా అన్ని దేశాల కు కూడాను అందుబాటు లోకి వస్తుంది అని ఆయన వెల్లడించారు.

ఈ ప్లాట్ ఫార్మ్ ను ప్రపంచ వ్యాప్తం గా పరిచయం చేయడానికి నేటి కాన్క్లేవ్ ఒక ప్రథమ ప్రయత్నం అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కోవిన్ ద్వారా భారతదేశం 350 మిలియన్ డోసు ల కోవిడ్ టీకాల ను ఇప్పించింది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. దీనిలో భాగం గా 9 మిలియన్ మంది ప్రజల కు ఒకే రోజు లో టీకా మందును వేయడమైందని కూడా ఆయన వివరించారు. పైపెచ్చు టీకా వేయించుకొన్న వ్యక్తులు ఏ సమాచారాన్ని అయినా రుజువు పరచడం కోసం కాగితం ముక్కల వంటి వాటిని వారి వెంట అట్టే పెట్టుకోవలసిన అవసరం సైతం లేదని ఆయన అన్నారు. తత్సంబంధి సమాచారం అంతా డిజిటల్ మాధ్యమం ద్వారా లభ్యం అవుతుంది అని ఆయన అన్నారు. ఆసక్తి గల దేశాల స్థానిక అవసరాల కు తగ్గట్లుగా సాఫ్ట్ వేర్ లో మార్పు చేర్పుల ను చేసుకొనేందుకు వీలు ఉంది అని కూడా ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. 'వన్ అర్థ్, వన్ హెల్త్' ('ఒక భూమి, ఒక ఆరోగ్యం') విధానం తాలూకు మార్గదర్శకత్వం లో మానవ జాతి ఈ విశ్వమారి పై పైచేయి ని సాధించడం తథ్యం అని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

కోవిడ్-19 తో పోరాడటం లో కోవిన్ ప్లాట్ ఫార్మ్ ను ఒక డిజిటల్ మాధ్యమ సార్వజనిక హితకారి రూపం లో ప్రపంచాని కి భారతదేశం ఇవ్వజూపుతున్న తరుణంలో, కోవిన్ గ్లోబల్ కాన్క్లేవ్ ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

కోవిన్ ప్లాట్ ఫార్మ్ ను అందరి ఉపయోగానికి అనువుగా తీర్చిదిద్దడం జరుగుతోంది; ఇది ఏ దేశాలకైనా అందుబాటు లోకి వస్తుంది, దీనిని అన్ని దేశాలకు అందుబాటు లోకి తీసుకు రావడం జరుగుతుంది: ప్రధాన మంత్రిదాదాపుగా 200 మిలియన్ వినియోగదారులు ఉన్న 'ఆరోగ్య సేతు' యాప్ డెవలపర్ల కు ఉపయోగించుకొనేందుకు సిద్ధం గా ఉన్న ఒక ప్యాకేజీ అని చెప్పాలి: ప్రధాన మంత్రి

అటువంటి మహమ్మారి కి సాటి రాగలిగింది వంద సంవత్సరాల కాలం లో లేనే లేదు; ఏ దేశం అయినా, ఎంత శక్తివంతమైన దేశం అయినా సరే, ఈ తరహా సవాలు ను ఒంటరిగా పరిష్కరించ జాలదు: ప్రధాన మంత్రిమనమంతా కలసికట్టుగా కృషి చేయాలి, మనమందరం ఒక్కటై ముందుకు సాగాలి : ప్రధాన మంత్రిభారతదేశం తన టీకాకరణ వ్యూహాన్ని సిద్ధం చేసుకొంటూనే, పూర్తి స్థాయి డిజ?టల్ విధానాన్ని అవలంబించింది: ప్రధాన మంత్రి

ఒక భద్రమైనటువంటి, విశ్వాసనీయమైనటువంటి రుజువు అనేది ప్రజల కు వారు ఎప్పుడు, ఎక్కడ, ఎవరి ద్వారా టీకామందు ను తీసుకొన్నదీ చాటిచెప్పుకోవడం లో సాయపడుతుంది: ప్రధాన మంత్రిటీకాకరణ తాలూకు వినియోగాన్ని గురించి పసిగట్టడం లో డిజిటల్ విధానం తోడ్పడటమే కాక టీకామందు తాలూకు వృథా ను కూడా సాధ్యమైనంత వరకు తగ్గిస్తుంది: ప్రధాన మంత్రి

'ఒక భూమి, ఒక ఆరోగ్యం' అనే విధానం వెలుగు లో, మానవ జాతి ఈ మహమ్మారి పై తప్పక పై చేయి ని సాధించగలుగుతుంది: ప్రధాన మంత్రి

కోవిడ్-19 తో పోరాడటానికి ఒక డిజిటల్ సార్వజనిక హితకారి రూపం లో కోవిన్ ప్లాట్ ఫార్మ్ ను ప్రపంచాని కి భారతదేశం ఇవ్వజూపుతున్న పూర్వరంగం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న జరిగిన కోవిన్ గ్లోబల్ కాన్క్లేవ్ ను ఉ ద్దేశించి ప్రసంగించారు.

మహమ్మారి కారణం గా అన్ని దేశాల లో ప్రాణాల ను కోల్పోయిన వారు అందరికీ ప్రధాన మంత్రి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. వందేళ్ళ లో ఆ తరహా మహమ్మారి కి సాటి రాగలిగిన వ్యాధి అంటూ ఏదీ లేదని, మరి అలాగే ఏ దేశం అయినా గాని, ఎంత శక్తివంతమైన దేశం అయినా గాని, ఇటువంటి సవాలు ను ఒంటరిగా ఉంటూ పరిష్కరించ జాలదు అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. " కోవిడ్-19 మహమ్మారి నుంచి నేర్చుకోవలసిన అతి ప్రముఖ పాఠం ఏమిటి అంటే మనం మానవాళి శ్రేయం కోసం కలసికట్టు గా, ఒక్కటై ముందుకు సాగాలి అనేదే. ఒక దేశం నుంచి మరొక దేశం నేర్చుకొంటూ, అత్యుత్తమ అభ్యాసాల ను గురించి ఒక దేశాని కి మరొక దేశం దారిని చూపుకొంటూ మనం ముందుకు పోవలసి ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

అనుభవాల ను, ప్రావీణ్యాన్ని, వనరుల ను ప్రపంచ సముదాయం తో పంచుకొనే విషయం లో భారతదేశం తాలూకు వచన బద్ధత ను గురించి ప్రధాన మంత్రి నొక్కి చెప్పూ, ప్రపంచ అభ్యాసాల నుంచి నేర్చుకోవాలని భారతదేశం తహతహలాడుతోంది అని పేర్కొన్నారు. మహమ్మారి కి వ్యతిరేకం గా పోరాడటం లో సాంకేతిక విజ్ఞానాని కి ఎంతయినా ప్రాముఖ్యం ఉంది అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వనరుల కు లోటు అంటూ ఉండని ఒక రంగం ఏదైనా ఉంది అంటే అది సాఫ్ట్ వేర్ రంగం అని ఆయన అన్నారు. ఈ కారణం గానే భారతదేశం కోవిడ్ ను ఆనవాలు పట్టి, ఆరా తీసేందుకు ఉద్దేశించిన ఒక అప్లికేషన్ (యాప్) ను అది సాంకేతిక పరం గా ఉనికి లోకి వచ్చిన వెనువెంటనే లోకాని కి వెల్లడి చేసింది అని ఆయన చెప్పారు. సుమారు గా 200 మిలియన్ మంది వినియోగదారుల తో ఈ 'ఆరోగ్య సేతు' యాప్ అనేది డెవలపర్ లకు ఇట్టే అందుబాటు లోకి వచ్చిన ప్యాకేజీ గా మారింది అని ఆయన తెలిపారు. భారతదేశం లో ఇప్పటికే ఉపయోగించిన ఈ యాప్ ను వేగవంతమైన పద్ధతి లో, విస్తారం గా వాస్తవ ప్రపంచం లో పరీక్షించడం జరిగిందనే విషయం లో మీరు నిశ్చింత గా ఉండవచ్చు అని అన్ని దేశాల శ్రోతల కు ప్రధాన మంత్రి వివరించారు.

టీకామందు ను ప్రజల కు ఇప్పించే కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్య?న్ని దృష్టి లో పెట్టుకొని భారతదేశం ఈ టీకాకరణ వ్యూహాన్ని సిద్ధం చేస్తున్న దశ లోనే దీని కోసం ఒక పూర్తి స్థాయి డిజిటల్ విధానాన్ని అనుసరించాలి అని నిర్ణయం తీసుకొందని ప్రధాన మంత్రి అన్నారు. ఇది ప్రజల కు వారు టీకా ను తీసుకోవడం జరిగిందని, మహమ్మారి ప్రాబల్యం క్రమం గా తగ్గి ప్రపంచం లో సాధారణ స్థితి వేగం గా ఏర్పడుతుందని నిరూపించడం లో సహాయకారి అవుతుంది అని ఆయన చెప్పారు. ప్రజల కు వారు ఎప్పుడు, ఎక్కడ, ఎవరి ద్వారా టీకా వేయడమైందో నిర్ధారణ చేసేందుకు సురక్షితం, పదిలం, విశ్వసనీయం అయినటువంటి ఒక నిదర్శనం తోడ్పడుతుందని ఆయన అన్నారు. టీకామందు వినియోగాన్ని పర్యవేక్షించడానికి, టీకా మందు వృథా ను వీలైనంత తగ్గించడానికి కూడా డిజిటల్ విధానం సహాయకారి కాగలుగుతుంది అని ఆయన అన్నారు.

యావత్తు ప్రపంచాన్ని ఒక కుటుంబం అని భావన చేసే భారతదేశం తత్వాని కి తగినట్లుగానే కోవిడ్ టీకాకరణ సంబంధి ప్లాట్ ఫార్మ్ కోవిన్ ను ఎవరైనా అందులోకి ప్రవేశించేందుకు వీలు గా తీర్చిదిద్దడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి చెప్పారు. త్వరలోనే, అది ప్రపంచం లోని ఏ దేశాని కి అయినా గాని, అదే విధంగా అన్ని దేశాల కు కూడాను అందుబాటు లోకి వస్తుంది అని ఆయన వెల్లడించారు.

ఈ ప్లాట్ ఫార్మ్ ను ప్రపంచ వ్యాప్తం గా పరిచయం చేయడానికి నేటి కాన్క్లేవ్ ఒక ప్రథమ ప్రయత్నం అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కోవిన్ ద్వారా భారతదేశం 350 మిలియన్ డోసు ల కోవిడ్ టీకాల ను ఇప్పించింది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. దీనిలో భాగం గా 9 మిలియన్ మంది ప్రజల కు ఒకే రోజు లో టీకా మందును వేయడమైందని కూడా ఆయన వివరించారు. పైపెచ్చు టీకా వేయించుకొన్న వ్యక్తులు ఏ సమాచారాన్ని అయినా రుజువు పరచడం కోసం కాగితం ముక్కల వంటి వాటిని వారి వెంట అట్టే పెట్టుకోవలసిన అవసరం సైతం లేదని ఆయన అన్నారు. తత్సంబంధి సమాచారం అంతా డిజిటల్ మాధ్యమం ద్వారా లభ్యం అవుతుంది అని ఆయన అన్నారు. ఆసక్తి గల దేశాల స్థానిక అవసరాల కు తగ్గట్లుగా సాఫ్ట్ వేర్ లో మార్పు చేర్పుల ను చేసుకొనేందుకు వీలు ఉంది అని కూడా ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. 'వన్ అర్థ్, వన్ హెల్త్' ('ఒక భూమి, ఒక ఆరోగ్యం') విధానం తాలూకు మార్గదర్శకత్వం లో మానవ జాతి ఈ విశ్వమారి పై పైచేయి ని సాధించడం తథ్యం అని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఎంపీ సుమలతపై నోరు జారిన మాజీ సీఎం

హైదరాబాద్ , జులై 6:ప్రముఖ నటి, మండ్య ఎంపీ సుమలతపై కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కావేరి నదిపై కృష్ణరాజ సాగర్ (కేఆర్ఎస్) జలాశయం నుంచి నీరు లీకవుతుంటే, అడ్డుగా ఎంపీ సుమలతను పడుకోబెట్టాలంటూ కుమారస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

మైసూరు చక్కెర కర్మాగారం అంశంపై జేడీ (ఎస్) ఎమ్మెల్యేలతో వెళ్లి ముఖ్యమంత్రి యడియూరప్పను కలిసిన అనంతరం కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా.. కేఆర్ఎస్ ప్రాజెక్టు నుంచి నీరు లీకవుతోందని సుమలత తరచూ ఆరోపిస్తున్నారని అన్నారు. జలాశయం రక్షణను ఆమె పర్యవేక్షిస్తున్నట్లుగా ఉందని మాజీ సీఎం ఎద్దేవా చేశారు. లీకేజీలు నిలిచిపోవాలంటే స్లూయజ్ గేట్లకు అడ్డుగా సుమలతను పడుకోబెట్టాలని నోరుజారారు.

'కేఆర్ఎస్ డ్యామ్‌ను ఆమె ఒక్కరే రక్షించే విధంగా మాట్లాడుతున్నారు. ఒకవేళ లీకేజ్ ఉంటే.. లీకేజ్‌ని అరికట్టడానికి ఎంపీని అడ్డుగా పడుకోబెట్టాలి. సుమలత లాంటి ఎంపీని మాండ్యా ఎప్పుడూ చూసి ఉండదు.. భవిష్యత్తులో ఆమె లాంటి వారు.. ఆమె సానుభూతితో గెలిచారు.. ఆమెకు మరో అవకాశం రాదు కాబట్టి ఆమె సరిగ్గా పనిచేస్తే మంచిది' అని కుమారస్వామి వ్యాఖ్యానించారు.

కుమారస్వామి వ్యాఖ్యలపై సుమలత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎంకి ఒక మహిళ గురించి ఎలా మాట్లాడాలనే ఇంగిత జ్ఞానం కూడా లేదని మండిపడ్డారు. వ్యక్తిత్వం, సంస్కృతి లేకుండా మాట్లాడారని దుయ్యబట్టారు. విమర్శలు చేయడంలో తప్పులేదు కానీ, మాట్లాడేటప్పుడు నోటిని అదుపులో ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఆ స్థాయికి దిగజారి మాట్లాడితే ఆయనకు, తనకూ తేడా ఉండదని పేర్కొన్నారు. కేఆర్ఎస్‌పై తాను చేసిన వ్యాఖ్యలను సుమలత సమర్థించుకున్నారు. విపత్తు నిర్వహణ కమిటీ ఇచ్చిన నివేదిక కూడా ఇదే రకమైన ఆందోళనలను వ్యక్తం చేసిందని చెప్పారు. కేంద్ర జల శక్తి మంత్రితో, పార్లమెంట్‌లో తాను ఈ విషయాన్ని లేవనెత్తానని చెప్పారు. కేఆర్ఎస్ ప్రాజెక్టు సమీపంలో అక్రమ మైనింగ్ వల్ల సమస్య ఏర్పడుతోందని, లీకేజీ జరిగే చోట ఆయననే పడుకోబెడితే సరిపోతుందని కౌంటర్ ఇచ్చారు.

కాగా, మాండ్య నుంచి 2019 ఎన్నికల్లో స్వంతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన సుమలత.. కుమారస్వామి తనయుడు, జేడీఎస్ అభ్యర్థి నిఖిల్ గౌడపై విజయం సాధించిన విషయం తెలిసిందే.

మదనాపురం పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి

వనపర్తి, జులై 6:: సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పడని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లాలో మదనాపురం పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ ఎంపీగా కేసీఆర్ ఉన్నప్పుడు నాడు మదనాపురం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రం వచ్చిన తరువాత నూతన మండలంగా మదనాపురాన్ని ఏర్పాటు చేశారన్నారు. వంద సంవత్సరాల అవుట్ పోస్టును పోలీస్ స్టేషన్‌గా మార్చడం ఆనందంగా ఉందన్నారు. గతంలో మదనాపురాన్ని రెండో బొంబాయిగా పిలిచేవారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు మార్కెట్లు మాత్రమే ఉండేవి. ఒకటి బాదేపల్లి, రెండు మదనాపురం మర్కెట్ యార్డు అన్నారు. అతిపెద్ద వ్యాపార కేంద్రంగా ఉన్న మదనాపురం నుంచి ఇతర ప్రాంతాలకు సరుకు రవాణా అయ్యేదని తెలిపారు. కార్యక్రమలో ఎంపీలు మన్నె శ్రీనివాస్ రెడ్డి, రాములు, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎస్పీ అపూర్వ రావు ఉన్నారు.

పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మార్చాలి

మహబూబ్‌నగర్, జులై 6: పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మార్చాలి. పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు అన్నారు. నవాబ్ పేట మండలం, తీగలపల్లి, కాకర్ల పాడు గ్రామాల్లో పల్లె ప్రగతి కింద చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేశారు. అలాగే హరితహారంలో భాగంగా ప్రజలకు 6 మొక్కలను పంపిణీ చేశారు. పచ్చని చెట్లతో కనువిందు చేస్తున్న పల్లె ప్రకృతి వనం, హరితహారం కోసం నిర్వహిస్తున్న నర్సరీ, చెత్తను వేరు చేసే చెత్త సేకరణ షెడ్డు అన్నీ చక్కగా నిర్వహిస్తున్నారని కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

చెత్తను వేరు చేసే షెడ్డు ను తనిఖీ చేశారు. ఎప్పటి నుంచి వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నారు, ఎంత సమయం పడుతున్నదని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పల్లెప్రగతిలో భాగంగా చేపట్టే కార్యక్రమాలతో గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూచించారు. ఇప్పటివరకు 279 గ్రామ పంచాయతీలలో గ్రామకంఠం సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వెంకట్రావు వివరించారు. గ్రామంలో పల్లె ప్రగతి, పారిశుద్ధ్య కార్యక్రమం సర్వే సందర్భంగా చేపట్టిన పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పంవార్, డీఆర్డీవో యాదయ్య, జెడ్పీ సీఈవో జ్యోతి, డీపీవో వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, డీసీవో సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత, ఆత్మ పీడీ హుఖ్య నాయక్, తదితరులు ఉన్నారు.

జేడీయూ ప్రభుత్వ పతనం మొదలైంది: చిరాగ్ పాశ్వాన్

పట్నా, జులై 6: బీహార్‌లో జేడీయూ ప్రభుత్వ పతనం మొదలైందని లోక్‌జన శక్తి పార్టీ (ఎల్జేపీ) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ చెప్పారు. నా మాటలను గుర్తుపెట్టుకోండి. జేడీయూ ప్రభుత్వ పతనం మొదలైంది అని ఆయన వ్యాఖ్యానించారు. జేడీయూ నాయకులంతా కేంద్ర క్యాబినెట్ విస్తరణ జరుగవద్దని ప్రార్థించాలని, లేదంటే జేడీయూకు గట్టిగా తొలిదెబ్బ తగులబోతోందని ఆయన హెచ్చరిక చేశారు. అదేవిధంగా ఎల్జీపీలో తిరుగుబాటు లేవదీసి చీలిక తెచ్చిన తన చిన్నాన్న పశుపతి పరాస్‌కు మంత్రిపదవి ఇవ్వనున్నారన్న వార్తలపై కూడా చిరాగ్ స్పందించారు.

పశుపతి పరాస్‌కు ఎల్జేపీ కోటాలో కేంద్రమంత్రి పదవి కట్టబెట్టడం సాధ్యం కాదని చిరాగ్ పాశ్వాన్ వ్యాఖ్యానించారు. ఎందుకంటే ఎల్జేపీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆయనను పార్టీ నుంచి బహిష్కరించిందని చిరాగ్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీకి కూడా లేఖ ద్వారా తెలియజేశానని చెప్పారు. ఒకవేళ పశుపతి పరాస్‌కు మంత్రి పదవి ఇస్తే తాను కోర్టుకు వెళ్తానన్నారు. స

అంతరిక్షంలోకి అచ్చ తెలుగమ్మాయి బండ్ల శిరీష

(11 జూలై 2021న వీయస్‌యస్ యునిటీ-22 వ్యోమనౌకలో రోదసియానం చేయనున్న శిరీష బండ్లకు అభినందనలతో)

శిరీష బండ్ల ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలంలోని జానపాడు గ్రామంలో 1987లో డా: మురళీధర్ అనురాధ బండ్ల తల్లితండ్రులకు జన్మించారు. భారత సంతతికి చెందిన కల్పనా చావ్లా తరువాత భారత్‌లో పుట్టిన 34-ఏండ్ల మహిళ శిరీష బండ్ల అమెరికన్ 2వ మహిళగా రోదసియానం చేసే అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకుంది. ప్రముఖ 'వర్జిన్ గెలాక్టిక్' సంస్థ జూలై 11న చేపట్టనున్న ప్రైవేట్ యాజమాన్య మానవసహిత వ్యోమనౌక 'వియస్‌యస్ యునిటీ-22'లో వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్ నేతృత్వంలోని జట్టు సభ్యురాలిగా రోదసియానం చేసి చరిత్ర సృష్టించనుంది. శిరీష 'వీయస్‌యస్ యునిటీ'లో ప్రయాణించనున్న ఆరుగురు సభ్యుల జట్టుతో కలిసి జూలై 11, 2021న రోదసియానం ప్రారంభించనుంది. ఈ అరుదైన రోదసి ప్రయాణంలో ఏరోనాటికల్ ఇంజనీరైన శిరీష బండ్ల పరిశోధకురాలిగా అన్వేషణలు చేయనుంది. పర్డ్యూ విశ్వవిద్యాలయంలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన శిరీష, జార్జిటౌన్ యూనివర్సిటీ నుంచి యంబిఏ పిజీ పట్టా పొందింది. 'కమర్షియల్ స్పేస్‌ఫ్లైట్ ఫెడరేషన్'లో స్పేస్ పాలసీ విభాగంలో ఉద్యోగం చేశారు. ఈ 'వర్జిన్ గెలాక్టిక్' వ్యోమనౌక 9 రోజులు రోదసిలో ప్రయాణిస్తూ పలు పరిశోధనలు చేయనుంది. ఇలాంటి అరుదైన అపూర్వ అవకాశం దక్కించుకున్న మన తెలుగింట అమ్మాయి శిరీష రోదసియాన చరిత్రలో రికార్డు సృష్టించనుంది. శిరీష ప్రతిభను గుర్తించిన 'తానా' సంస్థ శిరీషకు 'యూత్ స్టార్ అవార్డు-2014'తో సన్మానం కూడా చేయడం జరిగింది.

ప్రస్తుతం టెక్సాస్‌లో నివసిస్తున్న శరీష బండ్ల 2015 నుంచి వర్జిన్ గలాక్టిక్ సంస్థలో సేవలు అందిస్తూ 'గవర్నమెంట్ అఫేర్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్' విభాగంలో ఉపాధ్యక్షురాలి స్థాయిలో ఉద్యోగం చేస్తున్నది. శిరీష బండ్ల తన జీవితంలో దృష్టి లోపంతో అనేక ఒడిదుడుకులను అధిగమించి ఈ స్థాయికి చేరడం హర్షదాయకం. శిరీష ఐదవ ఏటనే తన తండ్రి డా: మురళీధర్ బండ్ల అగ్రికల్చర్ సైంటిస్ట్‌గా ఉద్యోగ వేటలో 25 ఏండ్ల క్రితం అమెరికాకు వెళ్లి ఓక్లహామా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేశారు. అనంతరం తన తండ్రి ప్రభుత్వ శాఖలో ఉద్యోగిగా స్థిర పడ్డారు. రోదసిలోకి ప్రయాణించనున్న నాలుగవ భారత సంతతికి చెందిన వ్యోమగామిగా శిరీష నిలుస్తున్నది. శిరీష బండ్ల 'అమెరికన్ ఆస్ట్రొనాటికల్ అండ్ ఫ్యూచర్ స్పేస్ లీడర్స్ ఫౌండేషన్' బోర్డ్ డైరెక్టర్లలో సభ్యురాలిగా, పర్డ్యూ విశ్వవిద్యాలయ 'యంగ్ ప్రొఫెషనల్ అడ్వైజరీ కౌన్సిల్' సభ్యురాలిగా పని చేసింది. సమీప భవిష్యత్తులో ప్రైవేట్ వ్యోమనౌకలో అమెజాన్ అధినేత బిలియనేర్ జఫ్ బెజోస్ కూడా రోదసియానం చేయనున్నారు. ఇటీవలే వర్జిన్ గెలాక్టిక్ సంస్థ 'వర్జిన్ ఆర్బిట్' అంతరిక్షంలోకి పంపించిన 747 విమానయాన ప్రయోగంలో శిరీష తన నైపుణ్య సేవలను అందించారు. యుయస్ ఏయిర్ ఫోర్స్‌లో పైలెట్‌గా ఎదగాలనుకున్న శిరీష ప్రైవేట్ అంతరిక్ష వ్యోమనౌకలో రోదసియానం చేస్తూ పరిశోధనలు చేయడానికి ఎంపిక కావడం సంతోషదాయకం. వియస్‌యస్ యునిటీ వ్యోమనౌకలో రిచర్డ్ బ్రాన్సన్ నేతృత్వంలో శిరీషతో పాటు బెత్ మోసెస్, కోలిన్ బెన్నెట్, డేవ్ మఖే మరియు మైఖేల్ మసూసీలు 9-రోజుల పాటు రోదసియానం చేయనున్నారు.

శిరీష తాతయ్య బండ్ల రాగయ్య వ్యవసాయ శాస్త్రజ్ఞుడిగా ఆంధ్రప్రదేశ్‌లో పని చేశారు. బండ్ల రాగయ్య ప్రేరణతోనే శిరీష ఎదిగిందని గుర్తు చేస్తున్నారు. అచ్చ తెలుగు ఆరనాల అమ్మాయి శిరీష రోదసిలోంచి 'సారె జహాసె అచ్చా హిందూ సితా హమారా' అని ముచ్చటగా పాడనుంది. అంతరిక్ష యానం చేసే తొలి తెలుగు మహిళగా శిరీష భారతీయ శాస్త్రసాంకేతిక సత్తాను విశ్వమానవాళికి పరిచయం చేయనుంది. వర్జిన్ గెలాక్టిన్ నిర్వహించనున్న 4వ అంతరిక్షయానం 11 జూలై 2021న ఉదయం న్యూమెక్సికో నుంచి వ్యోమనౌక నింగిలోకి దూసుకెళ్లనుంది. భారత సంతతికి చెందిన రాకేష్ శర్మ, కల్పనా చావ్లా, సునితా విలియమ్స్ తరువాత 4వ వ్యోమగామిగా, భారత్‌లో పుట్టిన 2వ మహిళా వ్యోమగామిగా శిరీష చరిత్ర తిరగరాయనుంది. ఆకాశపు అంచులు దాటుతూ అంతరిక్షంలోకి తొలి అడుగులు వేయనున్న తెలుగమ్మాయి శిరీష రోదసియానం సాఫీగా సాగాలని, అద్వితీయ పరిశోధనా ఫలితాలు సాధించి దివి నుంచి భువికి తిరిగి రావాలని ఆశిద్దాం. తెలుగు వారిగా మనందరం శిరీషకు అభినందనలు, ఆశీర్వాదాలను అందజేద్దాం. ఆల్ ది బెస్ట్ శిరీష, మే గాడ్ బ్లెస్ యు.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

యడియూరప్పపై టూరిజం మంత్రి తిరుగుబాటు

బెంగళూర్, జులై 6:: కర్నాటక ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్పపై చెలరేగిన అసమ్మతి చల్లారలేదు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు అనివార్యమని టూరిజం మంత్రి సీపీ యోగేశ్వర్ స్పష్టంచేశారు. సీఎం కుమారుడు, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు బీవై విజయేంద్రను అత్యున్నత పదవి చేపట్టేందుకు తాము అనుమతించబోమని తేల్చిచెప్పారు. ఏనుగు కుమారుడికి (యడియూరప్ప కుమారుడు బీవై విజయేంద్ర) ఆయన తండ్రి సీఎం అంయినంతమాత్రాన ముఖ్యమంత్రి పీఠం కట్టబెడితే ఊరుకోబోమని పేర్కొన్నారు.

ఆ పదవి కోసం తమలో చాలా మంది ఏనుగులు, పులులు ఉన్నాయని, అత్యున్నత పదవికి ఏ ఏనుగు సరిపోతుందో హైకమాండ్ నిర్ణయిస్తుందని చెప్పారు. కాగా హైకమాండ్ ఆశీస్సులు ఉన్నంతవరకూ తాను సీఎం పదవిలో కొనసాగుతానని యడియూరప్ప ఇటీవల వ్యాఖ్యానించారు. అధిష్ఠానం తనను వద్దని కోరిన రోజున పదవికి రాజీనామా చేసి రాష్ట్రాభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆశ య సాధనలో ముందుకు సాగాలి

రాజన్న సిరిసిల్ల, జులై 6: (నేటినిజం ప్రతినిధి): భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనలో అందరూ భాగస్వాములై ముందుకు సాగాలని వేములవాడ రూరల్ మండలం చెక్కపెల్లి గ్రామ సర్పంచ్ అడ్డిక జైపాల్ రెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడపల్లి మహేష్ అన్నారు.మంగళవారం వేములవాడ రూరల్ చెక్కపల్లి గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి వారు చేసిన త్యాగం పోరాటాలను స్మరించుకొని వారి సేవలను కొనియాడారు .దేశంలో అనేక సంస్కరణలకు మూలకారకుడైన అయినా బాబూ జగ్జీవన్ రా మ్ సేవలను బడుగు, బలహీన వర్గాలు ప్రజలు నాయకులు ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో, ఉప సర్పంచ్ తలారిమంజుల-సురేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాండ్రల తిరుపతి మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రాజన్న జిల్లా కో ఆర్డినేటర్ సుంకపాక దామోదర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ ఎడపల్లి అనిల్, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి ఎడపల్లి నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి ఎడపల్లి స్వామి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు,కార్యావర్గసభ్యులు సింగారపు తిరుపతి, సింగారపు నారాయణ, సింగారపు ప్రశాంత్, ఎడపల్లి గంగరాజు,తాండ్రల శివ ఎడపల్లి సాయి, ఎడపల్లి ప్రశాంత్, ఎడపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్‌లో రూ.100, ఢిల్లీలో రూ.389 పెరిగిన బంగారం

న్యూఢిల్లీ, జులై 6:దేశంలో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఇవాళ రూ.100 పెరిగి రూ.48,440కి చేరింది. క్రితం ట్రేడ్‌లో 10 తులం 24 క్యారట్ గోల్డ్ రూ.48,340 వద్ద ముగిసింది. అదేవిధంగా హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారట్ బంగారం ధర కూడా రూ.90 పెరిగి రూ.44,400కు చేరింది. క్రితం ట్రేడ్‌లో 10 గ్రాముల 22 క్యారట్ బంగారం రూ.44,310 వద్ద ముగిసింది. ఇక వెండి ధర హైదరాబాద్‌లో రూ.75 వేల వద్ద స్థిరంగా ఉన్నది.

ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.389 పెరిగి రూ.46,762కు చేరింది. క్రితం ట్రేడ్‌లో తులం బంగారం రూ.46,373 వద్ద ముగిసింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.397 పెరిగి రూ.69,105 వద్ద ముగిసింది. క్రితం ట్రేడ్‌లో కిలో వెండి ధర రూ.68,708 వద్ద ముగిసింది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లలో ఔన్స్ బంగారం ధర 1,806 అమెరికన్ డాలర్‌లు, ఔన్స్ వెండి ధర 26.63 అమెరికన్ డాలర్లు పలికింది.

మాతృభూమికి ప్రేమతో సేవ! మానవత్వంతో విదేశంలో సేవ!!

-సర్వేజనాః సుఖినోభవంతు అంటున్న తోట రామ్ కుమార్
-తోట రామ్ కుమార్ కు దుబాయ్‌లో పోలీసుల.ప్రశంసలు
- స్వచ్ఛత లో ఎస్ ఆర్ ఆర్ గ్రూప్ సంస్థ... మార్క్

రాజన్న సిరిసిల్ల, జులై 6: (నేటినిజం ప్రతినిధి): తను జన్మించిన జన్మభూమి కే కాకుండా వ్యాపార రంగంలో రాణించిన దుబాయి దేశానికి తన సేవలు అందిసున్నారు తోట రామ్ కుమార్.

ఇటీవలే వారు చేస్తున్న సేవలకు గానుదుబాయ్ పోలీసుల నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.నిస్వార్థ సేవకులు, ఎస్ ఆర్ ఆర్ గ్రూప్ సంస్థల అధినేత, టి ఆర్ కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ .అని అక్కడి పోలీసులు ప్రశంసించారు..తన పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి టి ఆర్ కె చారిటబుల్ ను స్థాపించి ఎందరు నిరుపేదల ఆకలి తీర్చారు తోట రామ్ కుమార్ అలాగే వ్యాపార రంగంలో రాణించిన దుబాయ్ కి కరోనా కష్టకాలంలో సేవలందించి దుబాయ్ పోలీసుల నుండి ప్రశంసాపత్రాలను స్వీకరించారు.దుబాయ్ పోలీసులకు కరోనాకు సంబంధించిన కిట్లను అందజేసిన తన వంతు సహాయాన్ని అందించారు. అలాగే తన వ్యాపార రంగంలో లో సరి కొత్త మెళకువలతో ఎందరికో ఆదర్శంగా నిలవడమే కాకుండా దుబాయి దేశానికి కావలసిన నియమ నిబంధనలు పాటిస్తూ స్వచ్ఛత లో ఎస్.ఆర్.ఆర్ గ్రూప్ సంస్థ మరొక పేరునంఎ ాదించుకుంది .అందుకుగాను దుబాయ్ పోలీస్ వారు ఎన్నారై తోట రామ్ కుమార్ ను ప్రశంసాపత్రంతో అభినందించా రు.వేములవాడకు చెందిన తోట రామ్ కుమార్ దుబాయ్ లో వ్యాపార రంగంలో రోజురోజుకు సరికొత్త స్థాయిలోఎదుగుతున్నారు అని ఆయనకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని వేములవాడ పట్టణ ప్రజలకు సేవలు కూడా ఎల్లప్పుడూ అందిస్తారని పట్టణ ప్రముఖులు , ట్రస్ట్ ప్రతినిధులు ,అభిమానులు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జగిత్యాల, జులై 6: : రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెంది పరిశుభ్రంగా ఉన్నప్పుడే రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పల్లెప్రగతి, 7వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మంత్రి మంగళవారం జగిత్యాల జిల్లాలోని పలు గ్రామాలో పర్యటించారు.

జగిత్యాల రూరల్ మండలంలోని హబ్సీపూర్ గ్రామంలో పల్లెనిద్ర చేసిన మంత్రి ఉదయం కల్లెడ నుండి లక్ష్మీపూర్ వయా గుటరాజ్‌పల్లి వరకు రూ.2.72 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు, రూ.4 కోట్లతో నిర్మించే బ్రిడ్జీ పనులకు మంత్రి శంకుస్థాపన చేసారు. అనంతరం కల్లెడ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కరోనా విపత్కర సమయంలో సైతం సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఆపలేదన్నారు. వచ్చే నెల నుండి 57 సంవత్సరాల వారికి సైతం ఆసరా వృద్ధాప్య పెన్షన్ అందించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్ అందించి ఇంటింటికి ప్రతిరోజు వెళ్లి చెత్త సేకరణ జరుగుతుందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా విష జ్వరాలు, అనారోగ్యాల బారిన పడకుండా చేసిన రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమే అని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి పేర్కొన్నారని మంత్రి తెలిపారు. గ్రామాలో సేకరించిన చెత్త ద్వారా ఎరువులను తయారు చేయాలన్నారు.

కల్లెడ గ్రామంలోని పాఠశాలను అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాలో ఖాళీ స్థలంలో ఉన్న చెత్త క్లీన్ చేసే విధంగా యాజమానులకు నోటీసులు జారీచేయాలని స్పందించని వారి భూములను గ్రామపంచాయతి స్వాధీనం చేసుకొనుటకు మంత్రి ఆదేశించారు. ప్రతి ఊరి అభివృద్ధికి దాతల ద్వారా పలు కార్యక్రమలు నిర్వహించాలని మంత్రి సూచించారు. వారంలోగా వంగిపోయిన, తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలు, లూజ్ వైర్లు సవరించాలని ఆదేశించారు. అనంతరం 118 మహిళా గ్రూపుల వారికి స్త్రీ నిధి రుణాల కింద మంజూరు చేసిన రూ. 5.8 కోట్ల విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. రవి మాట్లాడుతూ.. పల్లెప్రగతిలో భాగంగా పంచాయతీరోడ్లలో పద్ధతి క్రమంలో పెద్ద మొక్కలను అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. 42 లక్షల మొక్కల పెంపకం లక్ష్యంగా 7వ విడత హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్రామాలకు ఆర్థికంగా సైతం ప్రయోజనం ఉండే విధంగా బయో మొక్కలు పెంచుతున్నామని, అధికంగా వెదురు మొక్కలు పెంచున్నామని కలెక్టర్ వివరించారు.

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ కుమార్ మాట్లాడుతూ.. నీటివనరులు పెరగడం వల్ల చేపల పెంపకం ద్వారా అనేక మంది జీవనోపాధి పొందుతున్నారన్నారు. పంచాయతీరాజ్‌శాఖ కింద జగిత్యాల జిల్లా గ్రామాలో రోడ్లు బాగుచేసుకునేందుకు, మట్టి రోడ్లు లేకుండా చేసే దిశగా రూ.50 కోట్లు మంజూరు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. భూపాతిపూర్ గ్రామంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం క్రింద రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత, గ్రామ సర్పంచ్ మహేశ్వర్‌రావు, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కంభంపాటి, దత్తన్నలకు జనసేనాని అభినందనలు

అమరావతి, జులై 5:గవర్నర్లకు నియామితులైన ఏపీ బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, బండారు దత్తాత్రేయలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. కంభంపాటి హరిబాబు మిజోరాం రాష్ట్ర గవర్నర్‌గా నియమితులు కావడం సంతోషకరమైన విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. హరిబాబుకి జనసేన పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా విద్య, వైద్యం, స్కిల్ డెవలప్మెంట్ రంగాలపై దృష్టిపెట్టారని గుర్తు చేశారు. ఈశాన్య రాష్ట్రమైన మిజోరాం అభివృద్ధిలో హరిబాబు అనుభవం ఎంతో దోహదపడుతుందనే విశ్వాసం ఉందన్నారు.

హరియాణా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న బండారు దత్తాత్రేయకి జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. హరియాణా రాష్ట్ర అభివృద్ధిలో బండారు దత్తాత్రేయ తన వంతు పాత్రను ఆయన పోషిస్తారనే నమ్మకం ఉందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

దేశంలో 8 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం గవర్నర్లను నియమించిన సంగతి తెలిసిందే. ఈ ఎనిమిది మందిలో నలుగురు కొత్త వారు కాగా, మిగిలిన నలుగురు బదిలీ అయ్యారు. గవర్నర్ బండారు దత్తాత్రేయకు స్థాన చలనం కలుగగా, ఏపీ బీజేపీ నేత కంభంపాటి హరిబాబును గవర్నర్ పదవి వరించింది. మిజోరం గవర్నర్ గా కంభంపాటి హరిబాబును కేంద్రం నియమించింది. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్న బండారు దత్తాత్రేయను హర్యానాకు బదిలీ అయ్యారు. మిజోరం గవర్నర్‌గా కొనసాగుతున్న పీఎస్ శ్రీధరన్ పిళ్లై గోవా గవర్నర్‌గా, హర్యానా గవర్నర్‌గా కొనసాగుతున్న సత్యదేవ్ నారాయణ్ త్రిపుర గవర్నర్‌గా, త్రిపుర గవర్నర్‌గా కొనసాగుతున్న రమేశ్ బైస్ జార్ఖండ్ గవర్నర్‌గా నియామకం అయ్యారు.

పట్టుదల ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చు... జెడ్పిటిసి నాగం కుమార్

రాజన్న సిరిసిల్ల, జులై 6: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థి దశ నుండే కష్టపడి చదివితే యువత అన్ని రంగాల్లో రాణించవచ్చని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు, చందుర్తి మండలం సర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల ప్రభుత్వ కొలువులు సాధించిన వారిని క్రీడా విజ్ఞాన కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి కష్టపడితే చదివితే భవిష్యత్తులో మంచి స్థానాన్ని ఎదుగుతారని అన్నారు,గ్రామానికి చెందిన అనిల్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా, హరిప్రసాద్ పంచాయతీ కార్యదర్శి గా, ప్రశాంత్ ఉపాధ్యాయునిగా ఉద్యోగ సాధించడంతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో సర్పంచి గంగాధర్, నాయకులు బైరగోని రమేష్, క్రీడా విజ్ఞాన కళా వేదిక సభ్యులు పాల్గొన్నారు

రైతు బంధుతో సాగు బాగు..

వరంగల్,జులై 5:: రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకం ద్వారా అందజేస్తున్న ఆర్థిక సాయం లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది. రైతు బంధు పథకం అభాగ్యుల జీవితానికి భరోసాను కల్పిస్తున్నది. రైతు బంధు డబ్బులతో లబ్ధిదారులు సంపదను సృష్టిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఈ పరిస్థితులను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బొయినపల్లి వినోద్ కుమార్ స్వయంగా పరిశీలించారు.

పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో పాల్గొనేందుకు మంగళవారం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక మండలాల్లో పర్యటించేందుకు వినోద్‌కుమార్ వెళ్తున్నారు. కాగా, దారి మధ్య రోడ్డు పక్కన ఓ వృద్ధుడు తన కుమారుడితో కలిసి భూమిని చదును చేస్తున్న దృశ్యాన్ని గమనించిన వినోద్ కుమార్ కారును ఆపి వారి వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రైతు బంధు పథకం తమ జీవితాన్ని మార్చివేసిందని, రైతు బంధు సాయంతో పడావుగా ఉన్న భూములను సాగుకు యోగ్యంగా మార్చుకుని వ్యవసాయం చేసుకుంటూ సంపదను సృష్టిస్తున్నామని భీమదేవరపల్లి మండలం మాదేవరపల్లి గ్రామానికి చెందిన నూనె కనకయ్య ముదిరాజ్, గాజు అరవింద్ యాదవ్ తెలిపారు.

తనకు, తన పిల్లలకు కలిపి మొత్తం 8 ఎకరాలు ఉన్నాయని, రైతు బంధు పథకం ద్వారా అందుతున్న డబ్బులతో భూమిని చదును చేసుకుని సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నట్లు కనకయ్య తెలిపారు.

రైతులకు సీఎం కేసీఆర్ చేస్తున్న మేలును జన్మ జన్మలో మర్చిపోమని సంబురంగా వినోద్‌కుమార్‌కు తెలిపారు. క్షేత్ర స్థాయిలో రైతు బంధు పథకం చేస్తున్న మేలును చూసి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తి రాష్ట్రంలోని ప్రతి పల్లెలో ఉండటం గర్వకారణం అని ఆయన అన్నారు.

కరోనా సోకకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి..

- జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు

హైదరాబాద్ , జులై 6: గ్రామాల్లో కరోనా వ్యాధి సోకకుండా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు అన్నారు, చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ ఎం లకు మంగళ వారం అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా రెండవదశ పూర్తయిన నేపథ్యంలో అలసత్వం ప్రదర్శించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, కరోనా సోకిన వ్యక్తుల దగ్గరికి వెళ్లేటప్పుడు ఆశ కార్యకర్తలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,కరోనా నేపథ్యంలో ఆశా కార్యకర్తలకు ఔ95 మా స్కూల ను అందజేయడం జరిగిందన్నారు, కరోనా బాధితులకు ఆరోగ్యంపట్ల ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించలన్నారు, ఏఎన్ఎమ్ లకు ఆశా కార్యకర్తలకు పల్స్ ఆక్సి మీటర్లు, జ్వరం పరీక్ష యంత్రాలను అందజేయడం జరిగిందన్నారు, కరోనా మూడవ దశ వ్యాపించకుండా ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మసూద్ హమ్మద్ అన్ని గ్రామాల్లో ఏఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు,

ప్రాథమిక పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

రాజన్న సిరిసిల్ల, జులై 6: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం లోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను మండల రిసోర్స్ పర్సన్స్ లు ప్రధానోపాధ్యాయులకు మంగళవారం అందజేశారు,

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కరోనా వైరస్ మహమ్మారి వలన విద్యార్థులు ప్రత్యక్ష విద్యాబోధనకు దూరమవుతున్నారని,ఆన్లైన్ బోధన ప్రత్యక్ష బోధనకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను అత్యధిక ఫీజులతో భారం అవుతున్న దశలో తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పోయారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు ,మధ్యాహ్న భోజనం ,విశాలమైన తరగతి గదులు ,ఆటస్థలం ,త్రాగునీరు ,మరుగుదొడ్ల సౌకర్యం, పాఠశాల గ్రంథాలయం , ఆధునిక కంప్యూటర్ ల శిక్షణ,ఎంతో అనుభవం గల నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధన ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందన్నారు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్ ,రవి, చంద్రకళ, రిసోర్స్ పర్సన్స్ దేవరాజు ,వినయ్ తదితరులు పాల్గొన్నారు,

IN THE COURT OF THE M.A.C.T-CUM-XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD
M.V.O.P. NO.122 OF 2020

Between:
Mrs. M. Usha Rani and Others
.....Petitioner
And
Mr. P. Ajay Kumar Reddy and others
..Respondents

To
1. Mr. Pasupula Ajay Kumar Reddy, S/o. P. Venkat Reddy Age: 31 years, Occ: Owner-cum- Driver of Tempo bearing No. TN 22AM, 0884, H.No. 3-5-3/1,/A, Shanti Nagar , Ramanthapur,Uppal Hyderabad
...Respondents No. 1
2) Mr. Gaja Venkatesh S/o. Sayulu,Age: 28 Years Occ: Owner-cum-Driver of Auto bearing No.AP 28TB 7284, H.No. 5-33/4, HS Dargah, near Community Hall, Darga, R.R.Dist.
...Respondents No. 3

Whereas the above named Petitioners filed compensation petition against you and The Oriental Insurance Co. for a sum of Rs.15,00,000/- for the accident caused by your vehicle Tempo bearing No. TN 22AM 0884 and Auto bearing No.AP 28TB 7284 on 09-06-2013 at Jubilee Hills ps Limit es. The above case is posted to **25-08-2021.** You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined expate.

(BY ORDER OF THE Honble COURT)

C. VENU GOPAL REDDY
A.POORNA CHANDRA RAO
Advocates.
off: 2-4-120/18, Swaroop NagarUppal, Hyderabad
Ph: 9440431541

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,